# దేవుడు మనకు తండ్రి ఎలాగై యుంటాడు?

దేవునియొక్క (ఎసెన్స్) సారము *pneuma,* అంటే "ఆత్మ." గ్రీకులో "ఆత్మ" స్త్రీ పురుష భేదములేని నపుంసక లింగం. మనం "*pneumati*" లేక "ఆత్మతో" (లింగముతో నిమిత్తం లేకుండ) ఆరాధించాలని ప్రభువైన యేసు తెలియజేశారు (యోహాను 4:24). బాప్తిస్మం పొందినవారిని గూర్చి పౌలు స్థిరంగా చెప్పిన సంగతిని యిది గుర్తు చేస్తుంది: "ఇందులో యూదుడని గ్రీసు దేశస్థుడని లేదు, దాసుడని స్వతంత్రుడని లేదు; పురుషుడని స్త్రీ అని లేదు; యేసు క్రీస్తునందు మీరు ఏకముగా ఉన్నారు" (గలతీ. 3:28; ఒత్తి పలకడం నాది).

స్త్రీ పురుష భేదాన్ని చేర్చకుండ లింగాన్ని గూర్చి మాట్లాడడం వింతగా ఉంటుంది. ఏదియెలాగున్నా, గ్రీకుతో చేర్చి అనేక భాషలలో యిది బహు సాధారణమై యుంటుంది.

అలాటప్పుడు, మనం దేవుని తండ్రిగా సూచిస్తున్నాం? జవాబు రెండు దిశలుగా ఉంది.

## నిత్యుడగు తండ్రి

దేవత్వంలోని అంతరంగ బాంధవ్యానికి మనం నేరుగా వెళ్లదాం. దేవునియొక్క ప్రధానమైన స్వభావంలో మన ప్రశ్నకు జవాబును కనుగొంటాం. ఆయన ముగ్గురు ఏకముగానున్న దేవుడైయున్నాడు, వారి సారము ఆత్మ, అందులో ముగ్గురు వ్యక్తులున్నారు. నిత్యదేవుడు – నిత్యుడగు తండ్రి, నిత్యుడగు కుమారుడు, నిత్యుడగు ఆత్మయై ఉన్నారు. గనుక, దేవుడు మొదట తండ్రిగా పలుకబడ్డాడు ఎందుకంటే, తండ్రిగా, "అద్వితీయ కుమారునిగా పుట్టినవానితో" (యోహాను 3:16) ఆయన నిత్యమైన బాంధవ్యంలో ఉన్నాడు. తండ్రియైన దేవుడు, కుమారుడైన దేవుడు, ఆత్మయైన దేవుడు అనేవారు నిరంతరం ఉన్నారు. కుమారుడైన దేవుడు సృజింపబడినవాడు కాదు. పరిశుద్ధాత్మ దేవుడు తండ్రియొద్దనుండి బయలుదేరి కుమారుడైన దేవునిచేత పంపబడతాడు (యోహాను 15:26).

దీనికంతటికి అర్థమేమంటే, నిత్యత్వంలో అద్భుతమైనదానిని "ఉత్పత్తి – సృజించ దానికి" స్త్రీ సహవాసి ఎన్నటికీ "అవసరము" లేకుండపోయింది. ఈలాటి మోటైన భావనలు విగ్రహారాధనకు సంబంధించిన విశ్వాసాల్లోను పురాణ గాథలలోను ఉంటాయి.[1] పురుష విగ్రహము అన్య దేవతా స్త్రీల విగ్రహాలు తప్పుడువిగా తీర్మానించబడి, పాత నిబంధనలో వాటికి విరోధమైన చట్టం చేయబడింది.[2]

అప్పుడు, దేవుడు తండ్రియని సూచింపబడడం ఎలా సాధ్యమయ్యింది. దేవత్వంలోని ఆత్మసంబంధమైన స్వభావమునుబట్టి ఆయన నిత్యము తండ్రిగానే ఉన్నందున, మనం అలా పిలుస్తాం. ఎసెన్స్ (సారము)లో ఆయన ఆత్మ, వ్యక్తిగా ఆయన తండ్రి.

## సృజించు తండ్రి

దేవత్వంయొక్క అంతరంగ స్వభావానికి వెలుపల తండ్రిగా దేవుడు అనేదాని పరిశోధనకు రెండవ దిశగా మనం కొనిపోదాం. మనం ముందుకు సాగేకొలది, త్రిమూర్తిత్వంలోని వ్యక్తులయొక్క భేదమును మనస్సులో ఉంచుకొన్నప్పటికిని, వారు చేసినదియు, చేస్తున్న దానియందలి ఏకత్వం దృష్టికి గోచరమగుతుంది. మూడు ఉదాహరణలు ఈ విషయాన్ని స్పష్టపరుస్తాయి. సృష్టి మొదటి ఉదాహరణయైయుంది (ఆది. 1:1, 2; యోహాను 1:1–3; హెబ్రీ. 1:1–3ఎ). అది దేవత్వంలో ఉన్న ముగ్గురు వ్యక్తులయొక్క చర్యయైయుంది. ప్రత్యక్షత రెండవ ఉదాహరణ (గలతీ. 1:12; ఎఫెసీ. 3:2–6). ఇదికూడా దేవత్వంలోని మొత్తం ముగ్గురి పనియై ఉండి – యిక్కడ కన్పిస్తుంది (హెబ్రీ. 9:14; 10:3–10).

ఇంకా ఎక్కువైన ఉదాహరణలను చూడగలిగినప్పటికి, దేవత్వము పూర్తిగా ఈ పనిలో "నిమఘ్నమై" ఉన్నట్టు ఉదహరించడానికి యిది చాలు. సృష్టించడం, ప్రత్యక్షత, పాపపరిహారం అనేవి కేవలం తండ్రియైన దేవునియొక్క పని మాత్రమే అయ్యుండలేదు. ఈ పనులలో ఈ వ్యక్తులు నిర్వహించిన వివిధములైన పాత్రలు, వారి పనులలోని ఏకత్వాన్ని వ్యర్థపరచజాలవు సరికదా, దాన్ని ఎక్కువ అధికం చేస్తుంది. ఉదాహరణకు, విమోచన యొక్క సంకల్పమంతటిలో, లోక పాపములకొరకు కుమారుడైన దేవుడు మరణించునట్లు తండ్రియైన దేవుడు ఆయనను పంపాడు. ఏదియెలాగున్నా, తండ్రియైన దేవుడు సిలువపై మరణించలేదు సరిగదా. సిలువపై శ్రమ ఆయన అనుభవించనూ లేదు. మన కొరకు మరణించడానికి గాను తండ్రియైన దేవుడు కుమారుడైన దేవుని పంపాడు. కుమారునియొక్క మరణము, సమాధియైన తరువాత తండ్రియైన దేవుడు ఆయనను మృతులలోనుండి లేపి, సర్వ అధికారము, శక్తియు ఆయనకిచ్చి తన కుడిపార్శ్వమునకు ఆయనను హెచ్చించాడు (మత్తయి 28:18; యోహాను 3:16; అపొ. 2:23–33). దేవత్వముయొక్క స్వభావము "లోనికి"ని, దేవత్వముయొక్క పనుల "వెలుపలికిని" చూస్తూ తండ్రియైన దేవునిగూర్చి మనం ఏ తీర్మానానికి వస్తాం? ఆయన నిత్యము తండ్రియే, లైంగిక దిశనుండి గాని, లేక పురుషత్వపు విధానంనుండి గాని కాక, దేవ స్వభావంనుండి ఆయన తండ్రియై యున్నాడు. ఆయన సృష్టి నిర్మాణ కార్యక్రమం కేవలం తండ్రియైన దేవుని పని మాత్రమే అయ్యుండక, దేవత్వం యొక్క సంపూర్ణ కార్యమైయుంది. అప్పుడు, మానవ వ్యవహారాలు మరియు మానవ గమ్యం అనేవాటి విషయంలో ఆయన తనదిగా చేసికొని – దానిలో ఆయన తన వంతును పుచ్చుకొంటాడు.

దీని వెలుగులో, దేవునికి "తండ్రి" అని చేసే పద ప్రయోగం ప్రాచీనులు అత్యాసక్తి గలవారనడానికి రుజువు కానేరదు.[3] మనం ముందుగా చెప్పినట్లే నిజ దేవుని ఎరుగని

విగ్రహారాధకులకు మగ ఆడ దేవతలు ఉంటారు. అధిక సంఖ్యాకులు కాకపోయినా, పిల్లలు కనే భౌతికమైన ఆచార విధిగా చాలమందికి మతాచారం ఉంటుంది. కొన్నిసార్లు ఈలాటి మతాచార కార్యకలాపాలు, పాత నిబంధనలో పలుమార్లు చూపబడినట్టు, ఇశ్రాయేలీయులను చెడ్డ త్రోవకు ఈడ్చుకొనిపోయేలా ఉండేవి. తమచుట్టునున్న జనులు స్పష్టంగా ప్రదర్శించేవారి విగ్రహాలకు పోల్చితే, ఇశ్రాయేలీయుల దేవుడు అదృశ్యుడైనందున కఠినంగా ఉన్నట్టు కన్పించేది.

గనుక, ఇశ్రాయేలీయులు దేవుని "తండ్రి"యని పిలిచినప్పుడు, ఆ కాలములయొక్క భీతిని ప్రతిఫలింపజేస్తుందని చెప్పడం తప్పు. ఆయన సజీవుడును సత్యవంతుడునైన దేవుడైయున్నాడు. "ఇశ్రాయేలూ వినుము. మన దేవుడైన యెహోవా అద్వితీయుడగు యెహోవా" (ద్వితీయో. 6:4). బహు దేవతారాధన లేదు, తల్లి దేవత ఏదీలేదు. ఈ నిషేధాలు ధర్మశాస్త్రంచేత వారిమీద నొక్కబడ్డాయి. ఇతర దేశములవారి మతసంబంధమైన సాంప్రదాయాలు మగ ఆడ దేవతలకు పిలుపునిచ్చాయి, కాని బయలుపరచబడిన ఇశ్రాయేలీయుల మతానికి కాదు. వాస్తవంగా, హెబ్రీ బైబిలు అంతటిలో "ఆడ దేవత" అనే ప్రత్యేకమైన పద ప్రయోగమే లేదు.[4] "తండ్రి గౌరవం" అనే తత్వము దేవుని "తల్లి" అనకుండ "తండ్రి" అని పిలవడం జరిగిందని చెప్పుకొనడం లేఖనాలు దేవుని నిజమైన ప్రత్యక్షతలన్న సత్యాన్ని త్రోసి పుచ్చడం ఔతుంది కూడా. "మా తండ్రీ" అని సంబోధింప బడినందున ప్రభువు ప్రార్థన కొనసాగింపబడకూడదనేది మన కాలంలో అది విచారకరమైన వ్యాఖ్యానమైయుంది, బైబిలు కాలాల్లో కాదు.

## సార్వత్రికమైన తండ్రి

నిత్యత్వంలోని త్రిమూర్తిమత్వంలోని వ్యక్తులయొక్క బాంధవ్యంలో తండ్రిగా దేవుని గూర్చి మనం యింతకు మునుపే మాట్లాడుకున్నాం. ఇప్పుడు, దేవుని తండ్రిగా మనం ఆలోచిస్తుండగా, తన జనులైన వారికి దేవుడు విస్తృతంగా యిచ్చిన చారిత్రక ప్రత్యక్షత – బైబిలును మనం ఆలోచన చేద్దాం. ఇక్కడ దేవుడు తండ్రిగా మూడు రూపాల్లో బయలుపరచబడ్డాడు. ఇవన్నీ ప్రాముఖ్యమైనవే; ఇవన్నీ వ్యత్యాసమైనవే.

తన సృష్టియొక్క ఏర్పాటువలన దేవుడు సార్వత్రికమైన తండ్రియని మొదటిగా మనం గమనించవలసిన మార్గమైయుంది. దేవత్వంలోని ముగ్గురు వ్యక్తులును సృష్టి కార్యక్రమంలో పని కలిగియున్నట్టు మనము చూచినందున, సృష్టి నిర్మాణంలో తండ్రియొక్క పాత్ర నొక్కి చెప్పబడిందని మనం యిప్పుడు గుర్తు చేయబడుతున్నాం. (అదే విధంగా, విమోచనా కార్యక్రమంలో ముగ్గురు పని కలిగియున్నా, విమోచకుని పాత్రను తనదిగా ఎంచుకొని కుమారుడైన దేవుడు విమోచనా క్రయ ధనాన్ని చెల్లించాడు). తన సృష్టికి తండ్రియొక్క బాంధవ్యం దేవునికి సృజించిన కార్యక్రమం ద్వారా వచ్చింది. మానవాళి సృష్టికి కిరీటంగా ధరింపజేయబడింది, ఎందుకంటే దేవుని స్వరూపము దేవుని పోలిక అనేవి నరజాతికి కట్టపెట్టబడ్డాయి (ఆది. 1:26, 27).

దేవుని సృష్టి కార్యక్రమంలో ప్రదర్శింపబడిన ఆయన శక్తి తన సృష్టియంతటిపైన

ఆయన ఆధిపత్యాన్ని దృఢపరచుతుంది. సృజించిన – తండ్రి మరియు శక్తిగల అధిపతియనే పొందికను అనేక లేఖన భాగాలు ప్రతిఫలిస్తున్నాయి. దేవుడు తన సృష్టికి సార్వత్రిక తండ్రియైయుండి దగ్గర సంబంధం కలిగియుండునట్లు అవి స్థాపిస్తున్నాయి:

> తండ్రి తన కుమారులయెడల జాలిపడునట్లు యెహోవా తనయందు భయభక్తులు గలవారి యెడల జాలిపడును. మనము నిర్మింపబడిన రీతి ఆయనకు తెలిసే యున్నది మనము మంటివారమని ఆయన జ్ఞాపకము చేసికొనుచున్నాడు.
>
> ... యెహోవా ఆకాశమందు తన సింహాసనమును స్థిరపరచియున్నాడు. ఆయన అన్నిటిమీద రాజ్యపరిపాలన చేయుచున్నాడు (కీర్తన. 103:13, 14, 19).

ఆయన తన సృష్టిపై పరిపాలన చేయుచుండగా, నరునియెడల ఆయనకు కలిగియున్న కనికరమును బట్టి దేవుడు తండ్రియై యున్నాడు. ఏథెన్సులోని అరేయొపగు అను స్థలంలోని విగ్రహ సంబంధులగు తాత్వికుల మధ్య పౌలు యొక్క ప్రసంగంలో దేవుడు సార్వత్రికమగు తండ్రిగా గుర్తింపబడ్డాడు. "మనము ఆయన సంతానమై యున్నాము" అని వారి కవీశ్వరులలో ఒకని అతడు పేర్కొన్నాడు (అపో. 17:24–29, ప్రత్యేకించి 28 చూడు). మనము దేవుని సంతానమైయుంటే, ఆయన మనకు తండ్రియే. ఇది జనులందరిని సూచిస్తుంది. ఈ విధంగా, సృజించినందున, దేవుడు ప్రతివానికి, సార్వత్రికంగా తండ్రియై యున్నాడు.

ఆదామునుయొక్క సంతానాన్ని గురించి చదవడం ఆసక్తికరంగా ఉంటుంది. "దేవుడు ఆదామును సృజించిన దినమున దేవుని పోలికెగా అతని చేసెను; మగవానిగాను ఆడుదానిగాను వారిని సృజించి వారు సృజింపబడిన దినమున వారిని ఆశీర్వదించి వారికి నరులని పేరుపెట్టెను" (ఆది. 5:1బి, 2). ఏదియెలాగున్నా క్రొత్త నిబంధనలో, "ఆదాము దేవునికి కుమారుడు" అని చివరిగా ప్రభువు యొక్క వంశావళిని వెనుకనుండి సృష్టివరకు తెచ్చిన వర్ణనలో ఈ భాష ఉపయోగింపబడింది (లూకా 3:37డి) దేవుడు ఆదామును (నరుని) సృజించుటలో "తండ్రియొక్క" పాత్ర కన్పిస్తుంది. ఆది మానవుని తండ్రిగా ఆయన మానవాళియంతటికిని తండ్రియై ఉన్నాడు.

## ప్రత్యేకింపబడినవారికి తండ్రి

నిబంధన/వాగ్దానమునుబట్టి దేవుడు ప్రత్యేకింపబడిన వారికిని తండ్రియైయున్నాడు. సృజించినందున సార్వత్రికమైన తండ్రియైయున్న దేవుడు నిబంధన/వాగ్దానమును బట్టి తండ్రియైయున్నట్టి కన్పించే మార్పును మలాకీ వర్ణిస్తున్నాడు. దేవుడు తన ప్రజలతో చేసికొన్న నిబంధన "జీవము, సమాధానము" అనే నిబంధనయైయుంది. "నీవు నా మార్గంనుండి తొలిగిపోయావ్, ... నీవు నా మార్గమును అనుసరించుట లేదు" అని కూడా ఆయన చెప్పాడు. సార్వత్రిక సత్యాన్ని ఆధారం చేసికొని మలాకీ యూదులతో యిలా విన్నవించాడు: "మనకందరికి తండ్రి యొక్కడే కాడా? ఒక్క దేవుడే మనలను

సృజింపలేదా? ఈలాగుండగా ఒకరియెడల ఒకరము ద్రోహము చేయుచు, మన పితరులతో చేయబడిన నిబంధనను మనమెందుకు తృణీకరించుచున్నాము?"[5] (మలాకీ. 2:3-10). రెండు దీర్ఘమైన సూత్రాలను ఆధారం చేసికొని మలాకీ జనులతో వివాదిస్తున్నాడు: దేవుడు సృష్టికర్త గనుక ఆయన తండ్రి; ఆయన వారితో చేసికొన్న నిబంధనను బట్టి ఆయన వారికి తండ్రి. దేవుడు వాగ్దాన/నిబంధననుబట్టి ప్రత్యేకింపబడినవారికి తండ్రియనేది పాత నిబంధనయొక్క చర్చనీయాంశమైయుంది. ఒక ప్రాముఖ్యమైన పురోభివృద్ధి జరుగుతున్నట్టు మనం చూడాలి. దేవునితో పాపము నరుని వేరు చేయనంత మట్టుకు ఆయన సృష్టినిబట్టి సార్వత్రికమైన తండ్రి అనడానికి తగిన ఆధారమైయుంటుంది. తన పవిత్రమైన స్థితిలో మనం చూచినట్టే ఆదాము "దేవుని కుమారుడు." మనుష్యుడు పాపం చేసినప్పుడు, అతడు దేవునినుండి వేరుచేయబడతాడు. అప్పటినుండి, చరిత్ర అంతటిలో, సృష్టిని బట్టి దేవుడు సార్వత్రికమైన తండ్రియైయున్నాడు అనేది సహవాసానికి చాలినంత ఆధారము కాలేకపోయింది.

దేవుని ముందు చర్య ద్వారా, అబ్రాము ఆయన పరిచర్యకు పిలువబడినవాడై, ఆయన వాగ్దానమువలనను (ఆది. 12:1-3), నిబంధనవలనను ప్రోత్సహింపబడ్డాడు (ఆది. 17:1, 2). అలాగే అతని కుమారుడైన ఇస్సాకును, అతని మనుమడైన యాకోబు (ఇశ్రాయేలు) బలపరచబడ్డాడు (ఆది. 26:2-5; 35:9-12). ఇట్టి దేవుని కార్యములు తండ్రియైన దేవుని కార్యములేనా? అవును, నిజంగానే. దేవుడు తన ప్రజలకు ధర్మశాస్త్రము యివ్వక మునుపు కూడా, సీనాయి వద్ద ఆరంభించి, ఇశ్రాయేలును ఆయన తన జ్యేష్ఠకుమారునిగా గుర్తించాడు (నిర్గమ. 4:22). నిబంధనపట్ల వారి నమ్మకత్వపు ఆధారంమీద సమస్త దేశ జనులలో ఆయన వారిని తన సొత్తుగా ఉండునట్లు పిలుచుకొన్న సంగతి వారికి కూడా తెలుసు (నిర్గమ. 19:3-6).

సమయం గతించినకొలది, ప్రజలు కనానులో ప్రవేశించారు. వారికి న్యాయాధిపతులు నాయకులుగా ఉండిరి. కాలక్రమంలో రాజరికం స్థాపించబడింది. దావీదు, సొలొమోనుల ఏలుబడికాలం యొక్క తళతళ మెరుపులు, ఆడంబరము, అధికారముల మధ్య, ఆయన వారికి తండ్రియనే విషయాన్ని దేవుడు వారికి జ్ఞప్తి చేశాడు. తన కుమారుడైన సొలొమోనును గూర్చి దావీదుతో దేవుడు యిలా అన్నాడు: "... నేనతనికి తండ్రినైయుందును అతడు నాకు కుమారుడైయుండును ..." (2 సమూ. 7:12-14; 1 దినవృ. 28:4-7). దావీదు యొక్క రాచరికము, నిబంధన, దేవుడు తన తండ్రియని దావీదు గుర్తించిన మహిమా యుక్తమైన గడియలలో కీర్తనల రచయిత దేవునికి స్తుతిగానము చేశాడు. దావీదుతో కలిగియున్నట్టు దేవుడు తెలిపిన బాంధవ్యాన్ని అతడు రికార్డు చేశాడు: "నీవు నా తండ్రివి నా దేవుడవు నా రక్షణ దుర్గము అని అతడు నాకు మొఱ్ఱపెట్టును. కావున నేను అతని నా జ్యేష్ఠకుమారునిగా చేయుదును ..." (కీర్తన. 89:24-29).

తాను ఏర్పరచుకొన్న ప్రజలతో దేవునికున్న తండ్రి బిడ్డల బాంధవ్యాన్ని అనేకమంది ప్రవక్తలు నొక్కి చెప్పారు. తమ తండ్రియైన దేవునితో జనులు సరియైన బాంధవ్యాన్ని నిలుపుకొనలేక పోయినప్పుడు ఖండించిన లేక దండింపబడిన సమయాల్లో తరచుగా ఈ పద ప్రయోగం జరిగింది. పారసీక దేశపు రాజైన కోరెషుచేత దేవుడు వారిని విడిపిస్తా

నన్న దేవుని విధానాన్ని వారు తప్పుగా భావించారు, ప్రశ్నించారు. దానికి వెంటనే కఠినంగా, "నీవు ఏమి కనుచున్నావని తన తండ్రితో చెప్పువానికి శ్రమ. నీవు గర్భము ధరించినదేమి అని స్త్రీతో చెప్పువానికి శ్రమ" అని యెషయా ద్వారా ఆయన బదులిచ్చాడు (యెషయా 45:9-11). (రోమా 7:14-24లో, పౌలు ఈలాటి కారణాన్ని బట్టి ఈ లేఖనాన్ని ఉపయోగించడం మనోహరంగా ఉంది).

దేవుడు ప్రత్యేకింపబడినవారికి తండ్రియని, ఆయన వారికి అధిపతియని, వారు ఆయనకు సేవకులనే బాంధవ్యము ఈ లేఖన భాగాలు తెలుపుతున్నాయి. తన ప్రజలు విగ్రహారాధకులైనప్పుడు దేవునియొక్క ఈ దృష్టి తీక్షణమైన ఉపశమనాన్ని కలిగిస్తుంది. వారు "నీవు మా తండ్రివని మ్రానుతోను – నీవే నన్ను పుట్టించితివని రాతితో చెప్పుచున్నప్పుడు" అది అవమానకరంగా ఉంటుంది (యిర్మీయా 2:26-28). ఆయన చిత్తానికి వారు అవిధేయులైనప్పుడు వారి తిరుగుబాటు తనము, విశ్వాస ఘాతుకత్వము సైన్యములకు అధిపతియగు యెహోవాను తండ్రిగా వారు గౌరవించినట్టు గాను, యజమానుడవైతే భయపడేవాడు లేనట్టుగాను వర్ణించబడింది (మలాకీ 1:6).

మొత్తంమీద, దేవుడు కేవలం అబ్రాహాము, ఇస్సాకు, యాకోబు అనే వారి పితరుల దేవుడు మాత్రమే కాదని ప్రవక్తలు ప్రకటింపనారంభించారు. ఆయన తాను ఎన్నుకొన్న జనులకు తండ్రియు; ఆధారపడదగిన సజీవుడగు దేవుడైయున్నాడు: "మాకు తండ్రివి నీవే, అబ్రాహాము మమ్ము నెరుగక పోయినను ఇశ్రాయేలు మమ్మును అంగీకరింపక పోయినను యెహోవా, నీవే మా తండ్రివి. అనాదికాలమునుండి మా విమోచకుడని నీకు పేరే గదా" (యెషయా 63:16). "యెహోవా, నీవే మాకు తండ్రివి మేము జిగటమన్ను నీవు మాకు కుమ్మరివాడవు మేమందరము నీ చేతి పనియైయున్నాము" అని కూడా గుర్తించారు (యెషయా 64:8).

కరువు, తెగులు, శిక్ష, తిరుగుబాటు, చెర, విగ్రహారాధన, యుద్ధం, వగైరాలు ఇశ్రాయేలీయుల సంభవాత్మకమైన చరిత్రలో ఎక్కువ భాగం గుర్తింపబడియున్నా, ప్రత్యేకింపబడినవారికి తండ్రిగా ఎల్లప్పుడు దేవుడు తన్ను గుర్తింపజేసికొన్నాడు (యిర్మీయా 31:9డి). ఆయన తన వాగ్దాన/నిబంధనకు నమ్మకమైనవాడైయుండి క్షమించు ఆయన కరములు తన ప్రియమైన బిడ్డలవైపుకు చాచియున్నాడు. తప్పిపోయిన తన పిల్లల విషయమై ప్రతీకారము చేయని దేవుని పాత నిబంధన లేఖన భాగమొకటి యిలా వర్ణిస్తుంది:

> ఇశ్రాయేలు బాలుడైయుండగా నేను అతనియెడల ప్రేమగలిగి నా కుమారుని ఐగుప్తు దేశములోనుండి పిలిచితిని. ప్రవక్తలు వారిని పిలిచినను బయలు దేవతలకు వారు బలులనర్పించిరి, విగ్రహములకు ధూపము వేసిరి. ఎఫ్రాయిమును చెయ్యి పట్టుకొని వానికి నడక నేర్పిన వాడను నేనే; వారిని కౌగలించుకొనినవాడను నేనే; నేనే వారిని స్వస్థపరచినవాడనైనను ఆ సంగతి వారికి మనస్సున పట్టలేదు. ఒకడు మనుష్యులను తోడుకొని పోవునట్లుగా స్నేహబంధములతో నేను వారిని బంధించి ఆకర్షించితిని; ఒకడు పశువులమీదికి కాడిని తీసినట్లు నేను వారి కాడిని తీసి వారి యెదుట భోజనము పెట్టితిని (హోషేయ 11:1-4).

## సూచనలు

[1]Will Durant, *Our Oriental Heritage* (New York: Simon and Schuster, 1954), 60ff.; Edith Hamilton, *Mythology* (New York: New American Library of World Literature [Mentor Book], 1959), 24-28. [2]నిర్గమ. 20:1–6; ద్వితీయో. 23:17; న్యాయాధి. 10:6–10; 1 రాజులు 11:4, 5, 33; 2 రాజులు 21:3; 23:13. బయలులకు అష్టారోతు తరచుగా స్త్రీ అయ్యున్నట్టు తలంచబడేది. [3]స్త్రీలకంటె పురుషులు అధికులనే పక్షపాతపు విశ్వాసం దేవుడు తండ్రియని సూచించడానికి ఆధారం కాదు. [4]అష్టారోతు అనేది సీదోనీయుల ఆడ దేవతగా గుర్తింపబడినందున – 1 రాజులు 11:5, 33 వద్ద ఆంగ్లంలో “goddess” తర్జుమాలు చేయడం జరిగింది. అష్టారోతును గుర్తించుతూ హెబ్రీలోనైతే ఇక్కడ కేవలం *elohe* అని సూచింపబడింది. ఆది. 26:24లో హెబ్రీయుల దేవుడు కూడా యిలాగే సూచింపబడ్డాడు. [5]ఎక్కువ కామెంట్స్ కొరకు Robert C. Dentan, “మలాకీ” *The Interpreter's Bible*, vol. 6, ed. George Arthur Buttrick (Nashville: Abingdon, 1956), 1134.